Viswabharathi
wisewoods

**Subject: TELUGU** **CLASS : VI**

## 1. స్వాతంత్ర్యపు జెండా

### అర్థాలు

1. కేలు = చేయి
2. జగం = లోకం
3. వాడి = పదును
4. అవని = భూమి
5. పతాకం = జెండా

### పర్యాయపదాలు

1. అవని = భూమి, ధరణి
2. కేలు = చేయి, కరము
3. జగం = లోకం, ప్రపంచం
4. ఆకాశం = గగనం, నింగి
5. అర్థము = ధనము, డబ్బు

వ్యతిరేకపదాలు

1. శాంతి × అశాంతి
2. పేదలు × ధనికులు
3. కొత్త × పాత
4. వీరుడు × భీరువు
5. వేడి × చల్లని

### ప్రకృతి     వికృతి

1. ఆకాశం - ఆకసం
2. అహం - ఆము
3. మతి - మది
4. భోగము - బోగము
5. భాగ్యము - బాగ్గెము

లఘు సమాధాన ప్రశ్నలు

1. మన జెండా వీరుల నెత్తురు పంట అనడంలో కవి ఉద్దేశం ఏమిటి?

జ. ఎందరో వీరులు తమ రక్తాన్ని చిందించి ప్రాణాలు కోల్పోయి మనకు స్వాతంత్ర్యం తెచ్చారు. అందుకే మన జెండా వీరుల నెత్తురు పంట అని కవి అన్నారు.

2. ధనదాహం కలవారు లేని దేశం కావాలని కవి కోరుకున్నారు కదా ఇలా ఎందుకు కోరుకుని ఉంటారు?

జ. అహంకారం ఉన్నవారు, ధనం మీద ఆశ ఉన్నవారు, అజ్ఞానులు, అవినీతి పరులు వల్ల దేశం పురోగతి చెందదు. అందుకే ధన దాహం లేనివారు దేశానికి కావాలని కవి అన్నారు.

3. అహంకారం వల్ల కలిగే అనర్థాలేమి రాయండి?

జ. అహంకారం వల్ల మనుషులు అంతా మాకే తెలుసు అని అనుకుంటారు. ఎదుటివారిని చులకనగా చూస్తారు. ఇతరులు చెప్పే మంచి మాటలు వినరు చివరికి వారే నాశనమవుతారు.

4. ఈ గేయానికి మరొక పేరు పెట్టండి ఇలా పేరు పెట్టడానికి కారణాలు రాయండి

జ. ఈ గేయానికి ఎగరాలి మన జెండా అని పేరు పెట్టవచ్చు. దీనికి, కారణం మన జాతీయ జెండా మన దేశ గొప్పదనాన్ని తెలుపుతుంది.

**వ్యాసరూప ప్రశ్నలు**

1. స్వాతంత్ర్యపు జెండా పాఠం సారాంశాన్ని రాయండి

జ. మన దేశ స్వాతంత్ర్యానికి గుర్తు అయిన జెండాను రెపరెపలాడేలా ఎగురవేయండి. ఎందరో వీరులు పోరాటంలో తమ ప్రాణాలు కోల్పోయి మనకు స్వాతంత్ర్యం సాధించి పెట్టారు. మన జెండాను చూడగానే మనలో దేశభక్తి కలుగుతుంది.

ధనం మీద ఆశ ఉన్నవారుకి, అహంకారం లంచగొండులకి, అవినీతిపరులకు అధికారం ఇవ్వకూడదు. పేద, ధనిక, కుల, మత వంటి తేడాలు లేకుండా అందరూ సమానంగా ఉండాలి.

2. మీరు పాల్గొన్న పతాకావిష్కరణ కార్యక్రమాన్ని గురించి రెండు పేరాలు రాయండి

జ. మా పాఠశాలలో జెండా పండుగను చాలా ఘనంగా జరిపాము. మా పాఠశాలలోని తరగతి గదులన్నీ, రంగుల కాగితాలతో అలంకరించాము. మా ప్రధానోపాధ్యాయులుగారు జెండాను ఎగురవేశారు. కొందరు విద్యార్థులు దేశభక్తి పాటలు పాడారు. ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులిచ్చారు.

మన జాతీయ జెండా గొప్పదనం గురించి ఉపాధ్యాయులు వివరించారు జనగణమన గీతంతో సమావేశం ముగిసింది. చివరకు అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.